విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
పూర్తి వివరములకు; 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 148 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 16 జూన్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 148 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 16 SUNDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00

# ఎన్డీయే మైనార్టీ సర్కార్... అయితే కొనసాగాలి: ఖర్గే కీలక వ్యాఖ్యలు



బెంగళూరు: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మోదీ సర్కారు పొరపాటుగా ఏర్పాటైందని, ఏ క్షణమైనా కూలిపోతుందని జోస్యం చెప్పారు.''మోదీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు. ఇది మైనార్టీ ప్రభుత్వం. ఎన్డీయే సర్కారు ఎప్పుడైనా కూలిపోవచ్చు. కానీ, ప్రభుత్వం కూలిపోవాలని మేం కోరుకోవట్లేదు. దేశానికి మంచి జరగాలి. అందుకోసం కలిసికట్టుగా పనిచేయాలనే మేం ఆశిస్తున్నాం. కానీ, ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు. ఏదేమైనప్పటికీ దేశాన్ని బలోపేతం చేయడం కోసం మేం పూర్తి సహకారం అందిస్తాం'' అని ఖర్గే వ్యాఖ్యానించారు.అయితే, కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఎన్డీయే మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తుచేస్తూ ఖర్గేపై విమర్శలు గుప్పించాయి. ''మెజార్టీ రాకుండానే పీవీ నరసిం హారావు, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలను నడిపిం చలేదా? కాంగ్రెస్ చరిత్ర గురించి ఖర్గేకు గుర్తులేదా?'' అని జేడీయూ నేత ఒకరు ఎద్దేవా చేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. గత రెండు సార్లు సొంతంగా మెజార్టీ మార్క్ దాటిన భాజపా ఈ సారి 240 సీట్లకు పరిమితమవడంతో కాంగ్రెస్ ఇలాంటి విమర్శలు గుప్పిస్తోంది. అయితే, 1991లో కాంగ్రెస్‌కు కూడా 244 స్థానాలు దక్కగా.. మిత్రపక్షా లతో కలిసి పీవీ నరసింహారావు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లో కాంగ్రెస్ 114 స్థానాల్లో గెలుపొం దగా.. మిత్రపక్షాల అండతో మన్మోహన్ ప్రధాని అయ్యారు.

# రాష్ట్రం కోసం నీతీశ్ ఏమి చేస్తున్నారు: ప్రశాంత్ కిషోర్



పట్నా: రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ''గతంలో ఆయనతో కలిసి పనిచేసిన నేను ఎందుకు విమర్శిస్తున్నానని ప్రజలు నన్ను అడుగుతున్నారు.అప్పుడు సీఎం వేరే వ్యక్తి. కాని ఇప్పుడు మనస్సాక్షిని భాజపాకు అమ్మకానికి పెట్టారు. ఒక రాష్ట్రానికి నాయకుడిగా ఉండేవాడు అక్కడి ప్రజలు గర్వపడేలా నడుచుకోవాలి. కానీ నీతీశ్ కుమార్ బిహార్‌కు అవమానాన్ని మిగిల్చారు'' అని కిశోర్ ఆరోపించారు. మోదీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించిన నీతీశ్ కుమార్ రాష్ట్ర ప్రయోజనాల కోసం తన పలుకుబడిని ఉపయోగించట్లేదని మండిపడ్డారు.లోక్‌సభ ఎన్నికల్లో భాజపా మెజారిటీ మార్కును దాటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కౌంటింగ్‌కు ముందు ప్రశాంత్ కిశోర్ జోస్యం చెప్పారు. అయితే, ఆ పార్టీకి మెజారిటీ మార్కు కంటే సీట్లు తగ్గాయి. ఎగ్జిట్ పోల్స్ తప్పని నిరూపిస్తూ ఇండియా కూటమి 234 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. అయితే భాజపా సారథ్యంలోని ఎన్డీయేకు మెజార్టీ రావడంతో ప్రధాని మోదీ తిరిగి బాధ్యతలు చేపట్టారు.

# ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలపై కసరత్తు.. సీఎస్, డీజీపీలతో చంద్రబాబు భేటీ



అమరావతి: పరిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రక్షాళన ప్రారంభించారు. శనివారం తన నివాసంలో సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, సీఎంవో అధికారులతో భేటీ అయ్యారు.ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై కసరత్తు చేపట్టినట్టు సమాచారం. గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల జాబితాను సీఎంవో ఇప్పటికే సిద్ధం చేసింది. సమర్థులైన అధికారులకు, నిబంధనల ప్రకారం పనిచేసే వారికి కీలక పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్టు సమాచారం.వైకాపాతో అంటకాగిన వారిని ప్రభుత్వం దూరంగా పెట్టనున్నట్లు సమాచారం. ప్రవీణ్ ప్రకాశ్, శశి భూషణ్, అజయ్ జైన్, శ్రీలక్ష్మి, గోపాలకృష్ణ ద్వివేది, మురళీధర్ రెడ్డి వంటి వారిని జీఏడీకి రిపోర్ట్ చేసేలా ఆదేశాలిస్తారని చర్చ జరుగుతోంది. సీనియర్ ఐపీఎస్‌లు రాజేంద్రనాథ్ రెడ్డి, పీఎస్సార్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి, ఎన్.సంజయ్, సునీల్ కుమార్ వంటి వారిపై బదిలీ వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. జగన్ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు చేసిన 5 సంతకాల అమలుపై ప్రణాళికతో, వేగంగా పని చేయాలని ఉన్నతాధికారులకు సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్లాయి. నిర్ణయం వెలువడిన తరువాత జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. తితిదే ప్రక్షాళనతో పని మొదలు పెట్టిన చంద్రబాబు.. ధర్మారెడ్డిని తప్పించి ఈవోగా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావుకు పోస్టింగ్ ఇచ్చారు. అన్ని విభాగాల్లో మార్పులు, చేర్పులకు సీఎం కసరత్తు చేపట్టినట్లు తెలుస్తోంది.


# తెలుగు ఐఏఎస్ కృష్ణతేజ సేవలు అభినందనీయం: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: తెలుగు ఐఏఎస్ కృష్ణతేజకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు. జాతీయ బాలల రక్షణ కమిషన్ పురస్కారానికి ఆయన ఎంపిక కావడం హర్షణీయమని తెలిపారు.మరిన్ని సేవలందిస్తూ ఉద్యోగులు, యువతకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కృష్ణతేజ త్రిస్సూర్ కలెక్టర్‌గా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ఆయన ఉత్తమ విధానాలు అనుసరించారని గుర్తుచేశారు. కరోనా, కేరళ వరదల విపత్తుల సమయంలో ఆయన అందించిన సేవలను ప్రజలు మరచిపోలేదని పవన్ తెలిపారు.తెలుగుతేజం, ఐఏఎస్ అధికారి ఎం.వి.ఆర్.కృష్ణతేజకు జాతీయ పురస్కారం లభించింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ఆయన కేరళ రాష్ట్రం త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు. బాలల హక్కుల రక్షణలో దేశంలోనే త్రిసూర్ జిల్లాను అగ్రగామిగా నిలపడంతో జాతీయ బాలల హక్కుల కమిషన్ పురస్కారానికి ఎంపికయ్యారు. 27న దిల్లీలో ఈ అవార్డును అందుకోనున్నారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అయిన కృష్ణతేజ 2023 మార్చిలో కేరళ రాష్ట్రం త్రిసూర్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి దాతల సహకారంతో వారు ఉన్నత చదువులు చదివేలా చూశారు. అలాగే కరోనా సమయంలో భర్తలను పోగొట్టుకున్న 35 మంది వితంతువులకు ఇళ్లు నిర్మింపజేశారు. మరో 150 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ ఇద్దరి ఫోటోలు

## ఆనందం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు




అమరావతి : ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం.. మరో కీలక, సంచలన నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆఫీసుల్లో సహజంగానే సీఎం ఫొటో ఉంటుంది. ఈసారి టీడీపీతోపాటు కూటమి ప్రభుత్వం ఉంది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు తోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫొటోలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు వెళ్లాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరి ఫొటోలు ఇక ప్రభుత్వ ఆఫీసుల్లో దర్శనం ఇవ్వనున్నాయి.ఈ మేరకు ఐ%డ%పిఆర్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు తనతో సమానంగా హోదా ఇవ్వడం పట్ల అభిమానులు, జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందు నుండి పవన్ కళ్యాణ్ పదవి ఏదైనా కానీ తనతో సమానమే అని చెప్పినట్లుగానే ఇప్పుడు సమాన హోదా కల్పించటం పట్ల జనసైనికులు, టీడీపీ శ్రేణులు, బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# లోయలో పడిన టెంపో.. 10 మంది మృతి



దేహ్రాదూన్: ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. ప్రయాణికులతో వెళుతున్న టెంపో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో దాదాపు 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

శనివారం ఉదయం 11.30 గంటలకు 23 మంది ప్రయాణికులతో టెంపో రుద్రప్రయాగ్ వైపుగా బయలుదేరింది. ఈ క్రమంలోనే వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ లోయ దాదాపు 150-200 మీటర్ల లోతు ఉంటుంది. రైటోలి సమీపంలో రిషికేశ్- బద్రీనాథ్ హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా.. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వాహనం లోయలోని అలనంద నదిలో పడిపోయినట్లు తెలుస్తోంది.ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ బృందం సహాయక చర్యలు చేపట్టింది. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విచారం వ్యక్తంచేశారు. ''ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా'' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు.

# రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక: మంత్రి నారాయణ



అమరావతి: అమరావతిని అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దుతామని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. రాజధాని అభివృద్ధిపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.''రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధంగా ఉంది. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తవుతుంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి రాజధాని నిర్మాణానికి కేవలం 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు అందజేశారు. కేవలం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతోనే స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చారు. గతంలో రూ.48వేల కోట్లతో రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించాం. రూ.9వేల కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాం.అనేక భవన నిర్మాణాలు వివిధ దశల్లోనే నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి రాజధానిని అభివృద్ధి చేసే బాధ్యతను నాపై ఉంచారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తా. గత ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపింది. చెత్తపన్నుతో సామాన్యులు బాగా ఇబ్బందులు పడ్డారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో 11 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించాం. వాటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. త్వరలోనే అన్ని సౌకర్యాలతో ఆ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం'' అని నారాయణ తెలిపారు.

# ఇకపై పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు: విద్యాశాఖ మంత్రి లోకేశ్



అమరావతి: ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఫేజ్-2, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీశారు. పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి దిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్‌ను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకుగల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలన్నారు. ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్‌బీ వినియోగం మీద సమగ్ర నోట్ ఇవ్వాలని సూచించారు.విద్యార్థులకు కిట్‌లు అందజేసే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వాలని ఆదేశించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఇవ్వకపోవడం పట్ల లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో తెదేపా ప్రభుత్వం కొనుగోలు చేసిన సైకిళ్లను వైకాపా ప్రభుత్వం పంపిణీ చేయకుండా మూలన పడేసిన నేపథ్యంలో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని మంత్రి స్పష్టం చేశారు.

# వైసీపీకి గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర ఎన్నికల సంఘం

అమరావతి: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే.పార్టీ ఓడిపోవడంతో వైసీపీ శ్రేణులు తీవ్ర నిరాశలో కురుకుపోయారు. తిరిగి అధికారంలోకి వస్తామని ధీమాగా ఉన్న నాయకులు, కార్యకర్తలు పార్టీ ఓడిపోవడంతో నైరాశ్యంలో మునిగిపోయారు.గత ఎన్నికల్లో 151 సీట్లలో ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వైసీపీ.. తీవ్ర ప్రజాగ్రాహానికి లోనై కేవలం 11 సీట్లలో మాత్రమే విజయం సాధించగలిగింది. 2019 ఎన్నికల్లో 22 పార్లమెంట్ స్థానాలకు గెలుచుకున్న ఆ పార్టీ ఈసారి నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలైయ్యాయి. ఊహించని రీతిలో వైసీపీ ఓటమి పాలుకావడం రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఈ ఎన్నికల్లో టీడీపీ , బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అధికార వైసీపీని ఎదుర్కొన్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు కూటమికి పట్టం కట్టారు. ఇదిలా ఉంటే ఓటమి నిరాశలో ఉన్న వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త అందించింది. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించినప్పటికి వైసీపీ తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా వైసీపీ అవతరించింది. టీడీపీ నాయకత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చినప్పటికి వైసీపీ కంటే ఓట్లను సాధించడంలో ఈ మూడు పార్టీలు కూడా వెనుకపడ్డాయి. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం దేశంలో ఐదో అతి పెద్ద పార్టీగా వైసీపీ అవతరించింది.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 36.5 శాతానికి పైగా ఓట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచింది.

# ఎడిటోరియల్

## వలస పోయిన మందహాసం

కువైట్ దక్షిణ ప్రాంతంలోని మంగఫ్ నగరంలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 49 మంది ప్రాణాలు కోల్పోవడం, 50 మందికి పైగా గాయాల పాలవడం విషాదం.మృతుల్లో 43 మంది స్వదేశంలోని కుటుంబాలను పోషించడం కోసం కడుపు కట్టుకొని వలస వెళ్ళిన మన భారతీయులే కావడం మరింత విషాదం. వలస కార్మికులు ఎక్కువగా నివసించే ఆ ప్రాంతంలో ఆరంతస్థుల అల్-మంగఫ్ అపార్ట్మెంట్ల భవనంలో ఒక్కసారిగా రేగిన మంటలు ఇంతటి ఘోర ప్రమాదానికి దారి తీశాయి.కేరళ, తమిళనాడు, ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన దాదాపు 200 మంది కార్మికులు నివసిస్తున్న ఆ భవనం మన కేరళకు చెందిన వ్యక్తిది కాగా, మృతుల్లో ఎక్కువ (24) మంది కేరళ వారే! చీకటి వేళ సంభవించిన ఈ అగ్నిప్రమాదంలో అత్యధికులు ఆ మంటలు, పొగలో చిక్కుకొని ఊపిరి ఆడక చనిపోయారు. ఓ వంట గదిలో మంటలు మొదలయ్యాయనీ, అవి భవనమంతటికీ వ్యాపించాయనీ స్థానిక మీడియా కథనం. ఈ ఘటనపై కూలంకషంగా దర్యాప్తు జరిపి, ఎవరు బాధ్యులనేది నిర్ణయిస్తామని కువైట్ చెబుతోంది.కారణాలు ఏమైనా బాధిత కుటుంబాల కన్నీళ్ళు ఆగేవి కావు. కష్టపడి నాలుగు రాళ్ళు ఎక్కువ సంపాదించి, ఊళ్ళోని కుటుంబాలను బాగా చూసుకోవాలని బయలుదేరిన పలువురి జీవితాలు అర్ధంతరంగా ముగిసిపోయాయి. కువైట్‌లో అగ్ని ప్రమాదాల చరిత్ర గమనిస్తే, 2009లో రెండో పెళ్ళి చేసుకుంటున్న తన భర్తపై ప్రతీకారంతో ఓ కువైట్ మహిళ వివాహ విందులో గుడారానికి నిప్పు పెట్టినప్పుడు 57 మంది చనిపోయారు.ఆ తర్వాత ఆ దేశంలో ఇదే అతి పెద్ద ఘోరకలి. 2022 మార్చిలోనూ కువైట్‌లో పేరున్న ముబారకియా మార్కెట్ వాణిజ్యప్రాంతంలో ఇప్పటిలానే అగ్నిప్రమాదం సంభవించింది. మళ్ళీ ఇప్పుడీ తాజా ప్రమాదం. జాగ్రత్తలు తీసుకుంటామంటూ అధికారులు చెబుతున్నా అవేవీ వాస్తవ రూపం ధరించడం లేదు. ఈ ఘటనల వెనుక స్థానికంగా అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దురాశ లాంటివెన్నో ఉన్నాయనే వాదనలూ వినిపిస్తున్నాయి.ఒక్క కువైట్‌లోనే కాదు, మధ్యప్రాచ్యంలోని అనేక ప్రాంతాల్లోనూ వలస కార్మికులు అవస్థలు, వారి అమానవీయ జీవన పరిస్థితులు అనేకం. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వల్లో ఆరో స్థానంలో ఉన్న కువైట్ మొత్తం 42 లక్షల పైగా జనాభాలో స్థానికుల కన్నా పని చేయడానికి వలస వచ్చినవారే ఎక్కువ. ఆ దేశంలో మన ప్రవాసీయుల సంఖ పది లక్షల పైనే! ఇంకా చెప్పాలంటే, కువైట్ మొత్తం జనాభాలో 21 శాతం మనవాళ్ళే! అక్కడి శ్రామిక వర్గంలో 30 శాతం మంది మనమే.1990 – 91లో గల్ఫ్ యుద్ధ ప్రభావంతో లక్షలాది భారతీయులు కువైట్ నుంచి వెనక్కి వచ్చేసినా, అనంతరం భారీగా తరలివెళ్ళారు. ఒకప్పుడు అధికంగా ఉన్న పాలస్తీనియుల్ని మనం మించిపోయాం. వడ్రంగులు, తాపీ మేస్త్రీలు, పనివాళ్ళు, డ్రైవర్ల దగ్గర నుంచి ఫుడ్, కొరియర్ బాయ్స్ దాకా కువైట్‌లో అధికశాతం భారతీయులే. ఇంజనీర్లు, డాక్టర్ల లాంటి వృత్తి నిపుణులున్నా ఎక్కువ మంది అన్-స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికులే. ఇలాంటి కార్మికులకు అక్కడ డిమాండ్ ఎక్కువ. అందుకు తగ్గట్టే మన దేశంతో పోలిస్తే, అక్కడ ఆదాయమూ అధికమే. కువైట్, యూఏఈ, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, బహ్రెయిన్ అనే అరడజను గల్ఫ్ దేశాలకు మన వలసలకదే కారణం.తాజా ఘటనలో చనిపోయిందీ ఇలాంటి వలసజీవులే! అందరూ 20 నుంచి 50 ఏళ్ళ మధ్య వయసు వారే! కేంద్ర మంత్రి, కేరళ ఆరోగ్య మంత్రి సహా పలువురు హుటాహుటిన కువైట్‌కు పయనమయ్యారు. బాధిత కుటుంబాలకు కేంద్రం, కేరళ ప్రభుత్వాలు తోచిన నష్టపరిహారం ప్రకటించాయి. కానీ, కేవలం ఇది సరిపోతుందా అన్నది బేతాళ ప్రశ్న.కూలి కోసం, కూటి కోసం విదేశాలకు వెళ్ళి, అక్కడ సంపాదించిన సొమ్మును స్వదేశంలోని ఇంటికి పంపి, పరోక్షంగా మన ఆర్థిక వ్యవస్థ పురోగతికి అండగా నిలుస్తున్న తోటి భారతీయుల పట్ల మన అక్కర అంత మాత్రమేనా? గల్ఫ్ సహా వివిధ ప్రాంతాలకు వెళ్ళే వలస కార్మికులు వేల సంఖ్యలో ఉన్నప్పటికీ, ఇవాళ్టికీ వీరి వెతల గురించి అక్కడి, ఇక్కడి ప్రభుత్వాలు పట్టించుకొనేది తక్కువే. వెళ్ళినవారు అనుకోకుండా ఏ చిక్కుల్లో పడినా, ఆఖరుకు ప్రాణాలే కోల్పోయినా ప్రవాస తెలుగు, తమిళ, మలయాళీ సంఘాల లాంటి ప్రైవేట్ సంస్థలే చొరవ తీసుకొని సాయపడుతున్నాయి.భారత ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక్క కువైట్‌లోనే 2014 నుంచి 2018 మధ్య 2932 మంది భారతీయులు మరణించారు. 2023లో 708 మంది చనిపోయారు. అనూహ్య ప్రమాదాలప్పుడు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడమే తప్ప, అసలీ వలస కార్మికులు, ప్రవాస భారతీయుల కష్టనష్టాలను నిరంతరం గమనించేందుకు మనకంటూ ఇప్పటికీ పటిష్ఠమైన వ్యవస్థ, ప్రత్యేక మంత్రిత్వ శాఖ లాంటివి లేవు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నిబంధనల మేరకు గల్ఫ్ వెళ్ళే భారత కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలనే భరోసా, కువైట్ వలస కార్మికులకు రూ. 10 లక్షల ప్రవాసీ భారతీయ బీమా పథకం ఉన్నా, విదేశాంగ శాఖలో నమోదు చేసుకొని, అన్ని పత్రాలూ ఉన్నవారికే అవి వర్తిస్తాయి.కానీ, అవేవీ పాటించకుండా పొట్టకూటి కోసం దళారుల్ని ఆశ్రయించి వెళ్ళే బడుగు జీవులే మన దగ్గర ఎక్కువ. పశ్చిమాసియాలోని మన వలస బిడ్డల సంపూర్ణ రక్షణకై ఇప్పటికైనా మన ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలి. సరైన నివాస వసతి సహా కనీస సౌకర్యాలతో జీవించే ఏర్పాటుకు అక్కడి ప్రభుత్వాలతో కలసి కృషి చేయాలి. ఆర్థిక వ్యవస్థను ప్రపంచ పటంలో ఉన్నతంగా నిలుపుతున్న ఈ కనిపించని శ్రామిక శక్తి పట్ల అది కనీస కర్తవ్యం. జీవితంలో వారు, దేశంగా మనమూ గెలవడం సరే... ముందు హుందాగా బతకడం ముఖ్యం.

## పట్టణంలో బక్రీద్ పండుగ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 15 : పట్టణంలోఈ నెల 17,18 మరియు 19 న బక్రీద్ సందర్భంగా కర్బాని కొరకు రాయచోటి పట్టణం లో బండ్ల పెంట,ఫ్రూట్స్ మండీ మార్కెట్ నందు ఏర్పాటు చేసిన తాత్కాలిక జంతు వధ శాలల వద్ద శానిటేషన్,నీటి సరఫరా లో లోపాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్ ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గా,మసీదుల వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ మంచి వాతావరణం లో పండుగ నిర్వహణ కు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు ఫీస్ కమిటీ, మత పెద్దల సూచనల మేరకు పట్టణంలో ని 3 బండ్ల పెంట, ఫ్రూట్స్ మండి, మార్కెట్ యార్డ్ ప్రాంతాలలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక జంతు వధ శాలలు ఏర్పాటు చేస్తున్నట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమీక్ష లో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికా ర్జున,శానిటరీ ఇన్స్పెక్టర్ కొండయ్య,శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన "మేము బడికి పోతాం" కార్యక్రమం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోపాపురంను బాపట్ల మండల విద్యా శాకాదికారి నిరంజన్ సందర్శించారు. మేము బడికి పోతాం అనే కార్యక్రమంలో భాగంగా మండల విద్యా శాకాదికారి నిరంజన్ సమక్షంలోన ఆరుగురు ఒకటవ తరగతి విద్యార్థులను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. పాఠశాలల విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. రిటైర్ అయినటువంటి ఉపాధ్యాయులు వెంకటరంగం, కీ. శే. తడవర్తి రాధా కృష్ణమూర్తి, పుష్పావతి ల జ్ఞాపకార్థం కుమారుడు టి. వెంకట రంగం రిటైర్డ్ టీచర్, కోడలు ఎ. సరోజ సెకండరీ గేడ్ ఉపాధ్యాయిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెదుళ్లపల్లి వారు ఈ పాఠశాలకు బీరువాని విరాళంగా ఇవ్వడం జరిగింది. మండల విద్యాశాకాధికారి నిరంజన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని, టీచర్లు విద్యార్థులకు సక్రమంగా బోధించాలని,చదువు విలువను తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బడుగు శ్రీనివాసరావు,ఉపాధ్యాయుడు అర్షతుల్లాబేగ్, వెంకటరంగం, మాణిక్యరావు, జాన్ వెస్లీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామికి ప్రత్యేక పూజలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 15 : రామసముద్రం మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయం నందు శనివారం ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్ కులశేఖర్ బటర్ సుప్రభాత సేవతో స్వామి వారిని మేలుకొలుపు అభిషేకాలు నిర్వహించి ఉంజల సేవ తోమాల సేవ నిర్వహించే మహా మంగళహారతి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు.స్వామివారిని దర్శనం కోసం భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామివారిని శనివారం దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.

## పెన్షన్ పెంపు హర్షణీయం



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) జూన్ 15 : రామసముద్రం మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో శనివారం టిడిపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్,వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో పెన్షన్ 6000 పెంపు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పెన్షన్ పెంపుదలకు పోరాడిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, విహెచ్పిఎస్,అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడుతూ వికలాంగుల పక్షాన మందకృష్ణ మాదిగ బలంగా పోరాడి,ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడుతో మరియు వికలాంగుల సంఘం ప్రతినిధులతో కలిసి వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలని డిమాండ్ చేశారన్నారు. అందువలన వికలాంగుల పెన్షన్ 6000 కు పెరిగిందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు ఎంఆర్పిఎస్,ఎంఎస్పి, సిహెచ్పిఎస్,అధినేత మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, విహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు విశ్వనాథ్, ఏంఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు సుబ్బు,బిజెపి మండల అధ్యక్షుడు ఇంజమ్ ఆనంద్ కుమార్ నాయుడు,సలీమ్ నడింపల్లి శివ ప్రశాంత్, వెంకటేశబాబు చలపతి,హరితా చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సోము, శ్రీనివాసులు,టైలర్ శంకర్,రెడ్డప్ప,వెంకటేష్,హరికృష్ణ,సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ,దినేష్,బాబు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి అడుగడుగునా నీరాజనం



రాయల్ జర్నలిజం (రాయచోటి) జూన్ 15 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఈనెల 12న ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నేడు శనివారం మొదటిసారిగా రాయచోటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గువ్వలచెరువు ఘాట్ దగ్గర నుంచి ప్రజలు విశేష సంఖ్యలో రోడ్డు ఇరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. గువ్వల చెరువు నందు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ప్రజలు స్వాగతించారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో గువ్వల చెరువు, కొత్తరోడ్డు, నారాయణపురం, నీలకంఠరావు పేట, రామాపురం, గంగనేరు, కొండవాండ్లపల్లె, చిట్లూరు, బండపల్లె, బిట్స్ కళాశాల, రింగ్ రోడ్డు, మీదుగా రాయచోటి పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మంత్రివర్యులు పార్టీ కార్యాలయం చేరుకున్నారు. రామాపురం ప్రజలు రెండు భారీ క్రైన్ ల ద్వారా గజమాలతో మంత్రివర్యులకు స్వాగతం పలికారు. అదేవిధంగా రోడ్డు కిరువైపులా ప్రజలు ఊరూరా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలుకుగా ప్రతి ఒక్కరినీ మంత్రి చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేస్తూ పేరుపేరునా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. గతంలో ఎన్నడూ ఎప్పుడూ చూడని విధంగా గువ్వల చెరువు ఘాటు నుంచి రాయచోటి టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా ప్రజలు రావడంతో బస్సులో వెళ్లే ప్రయాణికులు ప్రజలకు, మంత్రివర్యులకు చేతులు ఊపుతూ ప్రయాణికులు తమ ఆనందం వ్యక్తం చేశారు. గువ్వలచెరువు ఘాట్ నుంచి రాయచోటి రింగ్ రోడ్డు వరకు భారీ సంఖ్యలో ప్రజలు మంత్రివర్యులను చూసేందుకు వాహనాలలో తరలివచ్చారు.

## బి.సి.జి టీకాతో క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దాం




రాయల్ జర్నలిజం ( వాల్మీకిపురం ) జూన్ 15 : బి.సి.జి.టీకాతో క్షయ వ్యాధి లేని సమాజం నిర్మిద్దామని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. శనివారం చింతపర్తి పి.హెచ్.సి.పరిధిలోని మూరేవాండ్ల పల్లి లో డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో 104 సేవలలో పాల్గొని ప్రజలకు పెద్దల బి సి.జి.టీకాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని భారతదేశ లక్ష్యం సాధించు ప్రణాళికలో భాగంగా మన జిల్లా లో 16.5.24 నుండి పెద్దలలో ఆరు వర్గాల వారికి అనగా అరవై సం పై బడిన వారికి, షుగర్ వ్యాధితో ఉన్నవారికి, సిగరెట్, బీడీ త్రాగువారికి, గతం లో టి.బి.జబ్బు వచ్చి బాగైన వారికి,టి.బి.రోగి కాంటాక్ట్స్ , వయస్సు కు తగ్గ బరువు 18 కంటే తక్కువగా ఉన్నవారికి వారి గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో ప్రతీ సోమ, గురు వారాల్లో బి.సి.జి.టీకా వేస్తారని ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి/సి.హెచ్.ఓ పుష్ప, ఏ.ఎన్.ఎమ్. రెడ్డెమ్మ, ఆశాకార్యకర్తలు, మగ ఆరోగ్య కార్యకర్త వలిసాబ్,104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు విద్యతోనే బాగుపడుతుంది



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : విద్యతోనే పిల్లల భవిష్యత్తు బాగు పడుతుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంలో శ్రీ మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో పదవ తరగతి విద్యార్థులకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే విద్యాబుద్ధులు ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరు బడి బాట పట్టి విద్యావంతులుగా వెలసిల్లి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన నేలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. తమ పిల్లలను పాటశాలకు పంపేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాటశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం ఎంతో అవసరం

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : ప్రతిభ ప్రోత్సహించటం వలన వారిలో మరింత ప్రతిభ కనిపిస్తుందని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారిఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గత విద్యా సంవత్సరం లో 10వ తరగతిలో ప్రతిభను కనపరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కర్లపాలెం యుటిఎఫ్ శాఖ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బివి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శివైవినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడా నికి అందరూ కృషి చేయాలి అన్నారు. ఇందులో భాగంగా మండల ప్రథమ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ రెహాన్, మండల ద్వితీయ స్థానం పొందిన యాజలి ఉన్నత పాఠశాల రేవంత్ కుమార్, మండల తృతీయ స్థానం పొందిన వై సిరికి ప్రోత్సాహంగా కాలేజీ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ శాఖ ప్రతిని ధులు ఇ.పోలీసు రావు సిహెచ్ ప్రభాకర్, కె సతీష్ కుమార్, బి శ్రీనివాసరావు, సిహెచ్ అజయ్ కుమార్, జి శ్రీనివాసరావు తదితరులుపాల్గొన్నారు.

## జంతు సంరక్షణ చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : జంతు సంరక్షణ చట్టాలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జూన్ 17 అనగా సోమవారం బక్రీద్ పండగ సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవా లని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. జంతువులను చట్టవిరుద్ధంగా వధించడాన్ని అరికట్టడానికి, జంతు సంరక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చెయ్యాలని, నిబంధనలను ఉల్లంఘించి జంతువుల అక్రమ రవాణా, వధ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నామని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై సమీప పోలీస్ స్టేషన్ కు, (లేదా) డయల్ 100/112 లకు కాల్ చేసి సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు.

# సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యం

మండపేట ,జూన్ 15 (రాయల్ జర్నలిజం):ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా మొదటి సంతకంతోనే అయిదు హామీలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదని తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ అన్నారు.మండపేట టిడిపిపార్టీ కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాల్గవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడుకి,ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ అలాగే నూతన మంత్రి వర్గానికి శుభకాంక్షలు తెలియజేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా ఎన్నికలలో ప్రచారంలోనారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలకు తొలుతగా నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వనున్నారని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు నేడు పేరుతో రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని వివరించారు.ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం చంద్రబాబు ప్రజల ఆస్తులను కాపాడటమేనని తెలిపారు.మూడు వేల పెన్షన్ ఇస్తానని అవ్వాతాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి అయిదేళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన కాదని ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ని 4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు.హామీ ఇచ్చిన మేరకు ఏప్రియల్ నెల నుండి వెయ్యి రూపాయాలు పెంచి వచ్చే జూలై నెలలో ఏడు వేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు.2019 లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని మరలా పేదలకు 5 రూపాయలకే కడుపు నింపేందుకు అన్నాక్యాంటీన్ లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసిన చంద్రబాబునాయుడు పేదల పాలిట దేవుడయ్యాడని తెలి పారు.స్కిల్ సెన్సెస్ పై అయిదవ సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారని అన్నారు.జగన్ పాలన అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన భాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని సల్మాన్ వివరించారు. మోసాలు, అవినీతి,అక్రమాలతో అయిదేళ్ల పాలనతో జగన్ పై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కారని దానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని అన్నారు.గత అయిదేళ్లలో మండపేట నియోజకవర్గంలో ఇసుక,మట్టి దోపిడీ,అవినీతి అరాచకాలు,



భూకబ్జాలు పేట్రేగిపోయాయని,విచ్చలవిడి గంజాయిని అరికట్టాలనే కనీవినీ ఎరుగని రీతిలో మండపేట చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీని ప్రజానీకం మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కు అందించారని పేర్కొన్నారు.అందుకు తగ్గట్టుగా పాలన సాగుతుందని సల్మాన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీ నూర్బాషా బిసీ ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సుభాన్ షేక్ మౌలానా, నూర్ బాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం,మండపేట నియోజకవర్గ టీడీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి అతవుర్ రెహమాన్(అల్తాఫ్), పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కరీం, నాయకులు ఎండి గయసుద్దిన్,షేక్ కరీం, షేక్ బాబ్జీ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు అండగా నిలుస్తా




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : పారిశుధ్య కార్మికులకు అండగా నిలబడతానని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ భరోశానిచ్చారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మని బాపట్ల పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు ఎదురుకుంటున్న సమస్యలపై నరెంద్రవర్మ కు వినతి పత్రం అందించారు. తమ తోటి కార్మికులుగా ఉంటూ వీధులలలో పని చేయకుండా పురపాలక సంఘం కార్యాలయంలోనే ఉంటూ,తమకు మేస్త్రి లుగా పెత్తనం చేస్తూ తమను తిడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులకు సంబంధించి పర్మినెంట్ మేస్త్రి లు ఉండంగా తమతోటి కార్మికులను తమపై మేస్త్రులుగా పెట్టి పని చేయకుండా జీతాలు చెల్లిస్తున్నారంటూ ఫిర్యాదు చేశారు. తమ తోటి కార్మికులను తమతో పని చేయించి,సచివాలయ సిబ్బంది పర్మినెంట్ మేస్త్రిల ద్వారా తమకు విధులు చెప్పేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. కార్మికులు తెలిపిన సమస్యలపై స్పందించిన శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ నాలుగు రోజులలో పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులతో సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. పారిశుధ్య విభాగంలో ఎంతటి వారు ఉన్నా పని చేయవలసిందేనని తెలిపారు. పరిశుద్ధ కార్మికులు ఎవరూ కూడా ఉన్నత అధికారుల నివాసాలలో అధికారుల నివాసాలలో ప్రతినిధుల నివాసాలలో పనిచేయకూడదన్నారు. అలా కాదని అధికారులు ఎవరి చేత అయినా నివాసాలలో పనిచేస్తే తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకుంటానన్నారు. పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ మేస్త్రులుగా చేస్తున్న వారిని మీతో పాటు పని చేయిస్తానని నరేంద్ర వర్మ కార్మికులకు హామీ ఇచ్చారు.

# సమస్యల్లేని నగరంగా తీర్చిదిద్దుతాం

రాజమహేంద్రవరం ,జూన్ 15 (రాయల్ జర్నలిజం): సమస్యల్లేని నగరంగా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దడమే తాము లక్ష్యంగా పెట్టుకున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో స్థానిక కంబాల చెరువు వద్ద మేజర్ డ్రైనేజీలో చేపట్టిన పూడికతీత పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో తాము ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యకర రాజమహేంద్రవరం నినాదానికి తాము కట్టుబడి ఉన్నామని, దానిలో భాగంగానే సార్వత్రిక ఎన్నికల్లో తాము విజయం సాధించిన వెంటనే నగరపాలక సంస్థ అధికారులతో నగరంలోని పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యగా నగరంలోని మేజర్, మైనర్ డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడిను తీయించే పనులు చేపట్టామన్నారు. కాగా గత ఐదేళ్లల్లో జరిగిన అనాలోచిత పనులు కారణంగా నగరంలోని చాలా ప్రాంతాలు నీట మునిగిపోతున్నాయన్నారు. వాటన్నింటినీ సరి చేసుకోవడానికి సమయం పడుతుందన్నారు. నీటి ముగినే ప్రాంతాల సమస్యను పరిష్కరించేందుకు మనకు




ఉన్న అవకాశాలను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా డీ సిల్టింగ్ చేస్తున్నామన్నారు. దాని ద్వారా నీట మునిగే ప్రాంతాలను రక్షించే అవకాశం ఉంటుందన్నారు. తాము నిర్వహించిన సమీక్ష మేరకు నగర పాలక సంస్థ అధికారులు స్పందించి నగరలోని అన్ని ప్రాంతాల్లో మిషనరీ అలాగే మాన్యువల్గా డీ స్టిలింగ్ చేస్తున్నారన్నారు. నగరంలోని చాలా ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్లు... మధ్యలో డివైడర్ ఉన్నందున వర్షపు నీరు ఎటూ పోని పరిస్థితి ఉందన్నారు. దానిపై కూడా అధికారులతో సమీక్షించడం జరిగిందని, అవకాశాన్ని బట్టి డివైడర్లకు బ్రేక్ ఇచ్చి ఫెడస్టిల్ క్రాసింగ్ ద్వారా నీరు పారేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫుట్ పాత్లకు హెూల్స్ పెడితే వర్షపు నీరు డ్రైనేజీల్లోకి వెళ్లే అవకాశం ఉటుందన్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకూ ఏకంటిగా ఏర్పాటు చేసిన ఫుడ్ పాత్కు ఎక్కడా మ్యాన్ హెూల్స్ ఏర్పాటు చేయలేదని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను ఎలా తీస్తారని ఆలోచన లేకుండా ఫుడ్ నిర్మించారన్నారు. ఆ ఫుట్ పాత్కు మ్యాన్ హెూల్స్ ఏర్పాటు చేయాలని కమిషనర్, ఎంహెచ్ఓలకు సూచించామన్నారు. రాజమండ్రి నగరాన్ని ఆరోగ్యకర నగరంగా తీర్చిదిద్దేందుకు ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దానికి కావాల్సిన అన్ని చర్యలు చేపట్టామన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం పరిధిలో ఉన్న 42 డివిజన్లకు సంబంధించిన కూటమి నాయకులు ఉదయం 6 గంటల నుంచే శానిటరీ సిబ్బందితో కలిసి తిరుగుతూ సమీక్ష చేస్తూ సూచనలు ఇస్తున్నారన్నారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్, పుష్కరాల రేవు తదతర ప్రాంతాల్లోని డ్రైనేజీల్లో జరుగుతున్న పూతికతీత పనులను ఆయన పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# భూసార పరీక్షల పై రైతులు అవగాహన పెంచుకోవాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూన్ 15 : రైతులు భూసార పరీక్షల పై అవగాహన పెంచుకోవాలని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం. ఉష తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ రైతులకు భూసార పరీక్షల పై మూర్తి రక్షణ నగర్ ఎస్సీ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కో–ఆర్డినేటర్ నూతలపాటి. శ్రీ లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరావు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా నేలలు వాటిలోని సహజంగా ఉన్న పదార్థాలతోపాటు, సేంద్రియ మరియు రసాయనిక ఎరువులు అందజేసినప్పుడు పంట దిగుబడికి దోహదపడతాయని.తద్వారా రైతులు అధిక దిగుబడి తెచ్చుకోవచ్చని ఆయన తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎం. ఉష మాట్లాడుతూ భూమి అనేది ఒక మిశ్రమ సమ్మేళనం దీనిలో ఖనిజ లవణాలు పోషకాలు ఉంటాయి. ఇవి భూమిలో నిలువ ఉండటం వలన భూమిని పోషక కేంద్ర%శీ% భావిస్తారు. ప్రస్తుతం భూమిలో సారవంతం లేకపోవటం రైతులు భూమిలో ఏమి పంటలు వేసుకున్న దిగుబడులు రాకపోవడం భూమి పోషక లోపం జరుగుతుంది. అందులకు ప్రతి ఒక్కరైతు భూసార పరీక్షలు చేయించుకొని భూమిలో ఉన్న లోపాలు తెలుసుకున్నప్పుడే పైర్లలో అధిక దిగుబడి తెచ్చుకొనవచ్చునని బాపట్ల ఏరువా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్.ఎం ఉష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూలపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు బి. మల్లికార్జునరావుపాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ విజయం విజయోత్సవ సంబరాలు



రాజమహేంద్రవరం,జూన్ 15 (రాయల్ జర్నలిజం ):రాజమహే ంద్రవరం 50వ డివిజన్ సి టి ఆర్ ఐలో తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలో విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం రాజ మహేంద్రవరం తెలుగు దేశం పార్టీ అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు అత్య ధిక మెజార్టీ సాధించడం పట్ల 50వ డివిజన్లలో విజయోత్సవ వేడు కలు ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ మహిళా కమిటీ నాయకురాలు ఆకుల విజయభారతి అధ్యర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయ కుడు కాశి నవీన్ కుమార్, డివిజన్ అధ్య క్షులు మరుకుర్తి రవియాదవ్, అనెం చిన్నా, చింతపల్లి నానీలు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాశి నవీన్ మాట్లాడుతూ ప్రజలకు ఎలక్షన్ ఇచ్చిన హామీ ప్రకారం కొన్ని ముఖ్యమైన పథకాలకు సంతకాలు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. రవియాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు 4వ సారి ముఖ్యమంత్రిగా ఎన్నిక కాబడి ఆంధ్రప్రదేశ్ కి అభినవ నాయకుడు అయ్యాడని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపచేస్తా రని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. డాక్టర్ రాయవరపు సత్యభామ, అలజింగి పార్వతి, కోటి బాబు దేవలంక రాంబాబు, సునీత, సుజాత, తులసి, జయమ్మ, మహాలక్ష్మి, భూలక్ష్మి, సక్కుబాయి, పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్పార్క్ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ,డిఆర్డిఓ సైంటిస్ట్



ఏలేశ్వరం ,జూన్ 15 (రాయల్ జర్నలిజం):స్పార్క్(సైంటిఫిక్ ప్రోగ్రాం అండ్ రీసెర్చ్ క్యూబ్)మూడోవ వార్షికోత్సవం సందర్భంగా ఇన్నోవేషన్ హబ్ నో యర్రవరం గ్రామంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ డి ఆర్ డి ఓ సైంటిస్ట్ విక్రాంత్ చేతులమీదుగా శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు యువత స్పార్క్ ఆర్గనైజేషన్ సభ్యుల తో జిల్లా ఎస్పీతోపాటు ప్రముఖులు చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు చైతన్యవంతం చేసే వ్యక్తులుగా రూపుదిద్దుకోవాలని కోరారు.ఇప్పటికే పలు సమస్యలపై సైబర్ సెక్యూరిటీకి సంబంధించి స్పార్క్ సిబ్బందితో మమేకమే యమని ఎస్పీ తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో యువత సాంకేతి కతపై అవగాహన ఆసక్తి పెంపొందించే విధంగా యువతను ప్రోత్సహిస్తున్న స్పార్క్ చైర్మన్ సీఈవో సాయి సందీప్ ప్రదీప్ లను ఎస్పీ అభినందించారు,తమకు అన్ని విధాల తోడుగా ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలను చైతన్య పరుస్తూ ఆధునిక సాంకేతికత సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తూ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టమని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు ద్వారా సమాజానికి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పనిచేయడమే స్పార్క్ సంస్థ ప్రధాన ధ్యేయమని అన్నారు అందుకు సహకరిస్తున్న పోలీస్ అధికారులకు గ్రామ మండల నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రేపు జరిగే సెమినార్ కు శాస్త్రవేత్తలు పోలీస్ అధికారులు పలువురు హాజరవుతున్నారని విద్యార్థులు యువత ఈ కార్యక్రమానికి హాజరై హాజరై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, బదిరెడ్డి గోవింద్,ప్రత్తిపాడు సిఐ శేఖర్ బాబు,ఎస్సై సతీష్ స్పార్క్ సభ్యులు సాయి సందీప్ ప్రదీప్ రవికిరణ్ ఆదిత్య రోజి,సాహుల్, నవనీత్,అంజి ఐశ్వర్య,సుధీప్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వాసిరెడ్డి ఏసు దాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

కాకినాడ రూరల్ ,జూన్ 15 (రాయల్ జర్నలిజం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్షేమ పాలన రాష్ట్ర ప్రజలందరికి అందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మహాకూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శనివారం కాకినాడ ఏపీఎస్పీ వద్ద ఉన్న ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, మిఠాయిలను పంచి వారిలో ఒకరికి సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉపాధ్యాయ నియమాకానికి డిఎస్సీ నిర్వహణ, యువతలో ప్రతిభను పెంపొందించేందుకు ఏర్పాటు చేసే కార్యక్రమంకు రూపకల్పన, పేదల కడుపు నింపే అన్న కేంటీన్ల ఏర్పాటు, వృద్ధుల పింఛన్ల పైన పెంపు పైన, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుపై తొలి సంతకాలు చేసి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. సుమారు 43 ఏళ్ల క్రితం అప్పటి టీడీపీ అధినేత, దివంగత సీఎం ఎన్టీ రామారావు ఆధ్వర్యంలో 30 రూపాయలతో పింఛను ప్రారంభమై నేడు చంద్రబాబు హయాంలో 4వేలకు చేరడం ఒక్క టీడీపీ సంక్షేమ పాలన వల్లనేనన్నారు. చిత్తుగా ఓడిన మాజీ సీఎం జగన్ వెయ్యి రూపాయలు పెంచడం కోసం ఐదేళ్ల సమయం



తీసుకుని పింఛనుదాలను మోసం చేశారని దాసు చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేనల మహాకూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రజారంజక పాలన అందిస్తుందని దాసు చెప్పారు. అనంతరం ఒక వృద్ధురాలునీ సన్మానించి అందరికీ పండ్లు, మిఠాయిలు పంచి టీడీపీ సంక్షేమ వివరాలను తెలియజేసి తమ ఆనందాన్ని దాసు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బావిశెట్టి ప్రసాద్, కూరాకుల చినబాబు, గొల్లపల్లి రాంబాబు, గాజుల వీరభద్రరావు, వాసిరెడ్డి జ్యోతి వీరకుమార్, వాసిరెడ్డి రమేష్, అత్తిలి పవన్ కుమార్, మందల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానులకు శీతల పానీయాలు పంపిణీ



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూన్ 15 : రాంప్రసాద్ రెడ్డి రాయచోటికి విచ్చేసిన శుభ సందర్భంలో శీతల పానీయాలు పంపిణీ చేసిన వీరాభిమానులు షేక్ ఖాదర్ భాషా మరియు షేక్ పీర్ మహమ్మద్ రాయచోటి రింగ్రోడ్ దగ్గర శీతల పానీయాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించిన వీరాభిమాని షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు అభిమానులకు దాహం తీర్చడం చాలా ఆనందం కలిగించిందని షేక్ ఖాదర్ బాషా తదితరు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేలో ఈక్విటీ ఫండ్స్ హవా..!



అమరావతి :ఏప్రిల్‌తో పోలిస్తే ఇది 83 శాతం అధికంకాగా.. అప్పుడప్పుడూ మార్కెట్లో నమోదైన దిద్దుబాట్లు ఇన్వెస్టర్లు కొనుగోళ్లు చేపట్టేందుకు అవకాశాలను కల్పించాయి. ఇన్వెస్టర్లు ప్రధానంగా థిమాటిక్ ఫండ్స్‌పట్ల ఆకర్షితులైనట్లు దేశీ ఎంఎఫ్ అసోసియేషన్(యాంఫీ) పేర్కొంది. ఈ బాటలో క్రమబద్ధ పెట్టుబడి పథకాల(సిప్)కు సైతం రూ. 20,904 కోట్ల పెట్టుబడులు లభించినట్లు వెల్లడించింది. ఇది కూడా సరికొత్త రికార్డ్‌కావడం గమనార్హం!

**హెచ్చుతగ్గుల్లోనూ :** ఇటీవల మార్కెట్లలో ఆటుపోట్లు కొనసాగినప్పటికీ ఇన్వెస్టర్లు ఈక్విటీలపట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు భారీ పెట్టుబడులు తెలియజేస్తున్నాయి. వెరసి ఈక్విటీ ఫండ్స్‌లోకి వరుసగా 39వ నెలలోనూ నికరంగా పెట్టుబడులు ప్రవేశించాయి. ఏప్రిల్‌లో సిప్ పెట్టుబడులు రూ. 20,371 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో వరుసగా రెండో నెలలోనూ సిప్‌లో రూ. 20,000 కోట్ల పెట్టుబడులు నమోదయ్యాయి.ప్రధానంగా రిటైల్ ఇన్వెస్టర్లు సిప్‌లో ఇన్వెస్ట్ చేసే సంగతి తెలిసిందే. ఇక మొత్తంగా ఎంఎఫ్ పరిశ్రమకు మే నెలలో రూ. 1.1 లక్ష కోట్ల పెట్టుబడులు ప్రవహించాయి. ఏప్రిల్‌లో ఇవి రూ. 2.4 లక్షల కోట్లుకావడం గమనార్హం! ఫలితంగా ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తులు(ఏయూఎం) ఏప్రిల్‌లో నమోదైన రూ. 57.26 లక్షల కోట్ల నుంచి మే చివరికల్లా రూ. 58.91 లక్షల కోట్లకు బలపడింది.

**స్మాల్ క్యాప్స్ జోరు :** చిన్న షేర్ల(స్మాల్ క్యాప్స్) విభాగం మే నెలలో 23 శాతం వృద్ధితో రూ. 2,724 కోట్ల పెట్టుబడులను అందుకుంది. అయితే లార్జ్‌క్యాప్ ఫండ్స్‌కు రూ. 663 కోట్లు మాత్రమే లభించాయి. అంటే ప్రత్యేకించిన, అధిక రిటర్నులు అందించే అవకాశాలకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీర్ఘకాలంగా మార్కెట్లలో అప్‌ట్రెండ్ కొనసాగుతుండటంతో మధ్యమధ్యలో వస్తున్న దిద్దుబాట్లను ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు అవకాశాలుగా వినియోగించుకుంటున్నట్లు మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియా రీసెర్చ్ మేనేజర్ హిమాన్షు శ్రీవాస్తవ తెలియజేశారు.కొటక్ మహీంద్రా ఏఎంసీ సేల్స్ నేషనల్ హెడ్ మనీష్ మెహతా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మళ్లీ ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదన్న అంచనాలు సైతం ఇన్వెస్టర్లకు ప్రోత్సాహాన్నిస్తున్నట్లు శ్రీవాస్తవ పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టనుందన్న అంచనాలు మార్కెట్లలో మరింత ర్యాలీకి కారణమవుతుందన్న ఆలోచన కొనుగోళ్లకు దారి చూపుతున్నట్లు వివరించారు.దేశ ఆర్థిక వృద్ధిపట్ల విశ్వాసంతో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు క్యూ కడుతున్నట్లు ఫైయర్స్ వైస్‌ప్రెసిడెంట్ గోపాల్ కావలిరెడ్డి పేర్కొన్నారు. ఇక ఈక్విటీలుకాకుండా రుణ పథకాల విభాగంలోనూ రూ. 42,495 కోట్ల పెట్టుబడులు లభించాయి. ఇన్వెస్టర్లు రక్షణాత్మక పెట్టుబడులపై ఆసక్తి చూపడం ప్రభావం చూపింది. అయితే ఏప్రిల్‌లో నమోదైన రూ. 1.9 లక్షల కోట్లతో పోలిస్తే పెట్టుబడులు 78 శాతం క్షీణించాయి. రుణ పథకాలలో లిక్విడ్ ఫండ్స్ అత్యధికంగా రూ. 25,873 కోట్లు ఆకట్టుకుని రికార్డ్ నెలకొల్పాయి.

**ఈఎల్ఎస్ఎస్ మినహా :** ఈక్విటీ ఆధారిత ఎంఎఫ్‌లలో నికర పెట్టుబడులు రూ. 25 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించి రూ. 25.39 లక్షల కోట్లకు చేరాయి. ఇది చరిత్రాత్మక గరిష్టమని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని తెలియజేశారు. ఫోకస్‌డ్, ఈక్విటీ లింక్‌డ్ పొదుపు పథకాలు(ఈఎల్ఎస్ఎస్) విభాగాలను మినహాయించి చూస్తే ఇతర విభాగాలకు నికరంగా పెట్టుబడులు తరలి వచ్చినట్లు పేర్కొన్నారు. సెక్టార్, థిమాటిక్ ఫండ్స్ ఇన్వెస్టర్లను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో మే నెలలో రూ. 19,213 కోట్లు లభించాయి. ప్రధానంగా హెచ్‌డీఎఫ్‌సీ మ్యాన్యుఫాక్చరింగ్ ఫండ్ నుంచి వెలువడిన కొత్త ఆఫరింగ్(ఎన్ఎఫ్‌వో) రూ. 9,563 కోట్లు అందుకోవడం ఇందుకు సహకరించింది.

# పోప్ తన చేతులు పైకెత్తి, అతను చూసినదానిని చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు




రోమ్ : జీ7 దేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీతో పోప్ స్నేహం ప్రపంచ నేతలను దిగ్భ్రాంతికి గురి చేసింది.అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో సహా ప్రపంచ నేతలకు చూపించని సాన్నిహిత్యాన్ని పోప్ మోదీకి చూపించారు.జీ7 ఫోరమ్‌లో, బిల్ట్ ఇంటెలిజెన్స్, ఎనర్జీ మరియు ఆఫ్రికా-మెడిటరేనియన్ అంశాలపై చర్చ జరిగింది. ఈ వేదికపైకి వచ్చిన పోప్ ఒక్కొక్కరినీ విడివిడిగా తెలుసుకున్నారు. వారందరితో మామూలుగా సంభాషించిన పోప్.. భారత ప్రధానిని చూడగానే ఆశ్చర్యంతో చేతులు ఎత్తేశారు. ప్రధాని త్వరగా పోప్ దగ్గరకు వెళ్లి కౌగిలించుకున్నారు. మోదీని కౌగిలించుకోవడం కూడా పోప్ మరిచిపోలేదు. ఇతర ప్రపంచ నేతలకు చూపించని సాన్నిహిత్యాన్ని పోప్ మోదీకి చూపించారన్నది వాస్తవం.పోప్ ఫ్రాన్సిస్ కృత్రిమ మేధస్సు యొక్క నీతిపై సెషన్‌లో జీ7 నాయకుల చర్చలో పాల్గొన్నారు. %+%7 దేశాధినేతలు మరియు ఆహ్వానించబడిన దేశాల నాయకులు పోప్ వైఖరిని శ్రద్ధగా విన్నారు. పోప్ సాధారణంగా ఇటువంటి వేదికలను సందర్శించరు. ఆ పద్ధతినే పోప్ అన్యాయం చేశాడు. పోప్ ఫ్రాన్సిస్ నిర్ణయం క్యాథలిక్ చర్చి యొక్క సాధారణ పద్ధతులకు భిన్నంగా ఉంది. మోడీ మరియు పోప్ మధ్య స్నేహం పునరుద్ధరణ ఈ వేదికలో అత్యంత అద్భుతమైన సమావేశంగా మారింది. ప్రధానమంత్రి చివరిసారిగా 2021 అక్టోబర్‌లో పోప్‌ను సందర్శించారు. ఇటలీలోని బోర్గో ఎక్నానియాలో రెండు రోజుల సదస్సు జరగనుంది.పోప్ ఫ్రాన్సిస్ ఈ ఏడాది భారత్‌లో పర్యటించవచ్చని సమాచారం. రెండు దశాబ్దాల తర్వాత ఓ పోప్ భారత్‌లో పర్యటించడం విశేషం. పోప్ చివరిసారిగా 1999లో భారత్‌ను సందర్శించారు. పోప్ జాన్ పాల్ II ఆ రోజు భారతదేశాన్ని సందర్శించారు. పోప్ గతేడాది భారత పర్యటనపై సూచనలిచ్చారు. ప్రధాని మోదీ నేరుగా పోప్‌ను భారత్‌కు ఆహ్వానించారు. జీ7 దేశాల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా కూడా పోప్‌కు మోదీ భారత్‌కు స్వాగతం పలికినట్లు సమాచారం. జీ7 ఫోరమ్‌లో పోప్ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌తో వివరంగా మాట్లాడారు. కానీ భారత ప్రధానితో స్నేహపూర్వక స్నేహ మార్పిడి జరిగింది. సంభాషణ కూడా కొంతసేపు సాగింది.మూడోసారి ప్రధాని అయిన తర్వాత మోదీకి ఇదే తొలి విదేశీ పర్యటన. జీ7 సదస్సుకు మోదీ హాజరుకావడం ఇది ఐదోసారి. జీ-7 సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నేతలతోనూ సమావేశమయ్యారు. బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో మోదీ చర్చలు జరిపారు. ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో భేటీ అనంతరం మోదీ స్పందిస్తూ.. భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు బలపడతాయన్నారు. మేక్ ఇన్ ఇండియా చొరవపై దృష్టి సారించి రక్షణ సహకారం బలోపేతం అవుతుంది. నివేదికల ప్రకారం, రక్షణ, అంతరిక్షం, విద్య, వాతావరణం, కృత్రిమ మేధస్సు మరియు క్రీడల రంగాలలో కలిసి పనిచేయడానికి కూడా ఇద్దరూ అంగీకరించారు. పారిస్ ఒలింపిక్స్‌కు కూడా మోదీ శుభాకాంక్షలు తెలిపారు.రక్షణ మరియు వాణిజ్యం సహా రంగాలలో సహకారాన్ని పెంచుకోవాలని భావించే రోడ్‌మ్యాప్ 2030 అమలుకు సంబంధించిన అంశాలపై మోడీ మరియు బ్రిటన్ ప్రధాని రిషి సునక్ చర్చించారు. మూడో ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో బ్రిటన్‌తో సహకారం మరింత బలోపేతం అవుతుందని మోదీ ఎక్స్ పేర్కొన్నారు. సెమీకండక్టర్, ట్రేడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో మరింత సహకారం ఉంటుందని తెలిపారు.కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, జపాన్, బ్రిటన్ మరియు US వంటి జీ7 దేశాలు రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశాల నేతలు, యూరోపియన్ యూనియన్ నేతలు హాజరుకానున్నారు. భారత్, బ్రెజిల్, టర్కీ, అల్జీరియా, కెన్యా, ట్యునీషియా దేశాల నేతలను ఆతిథ్య ఇటలీ ఈ సదస్సుకు ఆహ్వానించింది.

# నాడు డీజీపీ కార్యాలయం గేటు బయటే అడ్డగించారు.. నేడు ప్రొటోకాల్‌తో లోపలికి..



అమరావతి: ''మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై డీజీపీకి వినతిపత్రం ఇద్దామని వెళ్తే కార్యాలయం గేటు లోపలకు కూడా అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డగించారు. హెడ్‌కానిస్టేబుల్‌కు ఇచ్చి వెళ్లిపోవాలంటూ జులుం చూపారు. ఇదే డీజీపీ కార్యాలయం లోపలకు ప్రొటోకాల్‌తో నన్ను తీసుకెళ్లే రోజు ఒకటి వస్తుందని అప్పుడే వారికి చెప్పా. చంద్రబాబు ఆశీర్వాదంతో ఇప్పుడు అదే జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను అవమానించిన చోట..నన్ను అధికారిక మర్యాదలతో తీసుకెళ్లే రోజు వచ్చింది" అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. హోంమంత్రిగా నియమితులైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా వైకాపాతో అంటకాగిన పోలీసులు.. తీరు మార్చుకోకపోతే వారినే మార్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.నేరాల రేటు తగ్గిస్తామని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడాలనే ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొస్తామని వివరించారు. ''వైకాపా ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై పోరాడుతున్నందుకు సామాజిక మాధ్యమాల్లో అత్యంత హేయమైన భాషలో నాపై ట్రోలింగ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టారు.వాటన్నింటినీ తట్టుకుని నిలబడ్డా. జై తెలుగుదేశం, జై చంద్రబాబు అన్నందుకు తోట చంద్రయ్యను హత్య చేశారు. అలాంటి వారందరికీ శిక్షలు పడేలా చేస్తాం. మహిళలపై జరిగిన అఘాయిత్యాల్లో నిందితులకు శిక్ష పడేలా చేస్తాం. పోలీసులకు ఉన్న బకాయిలను చెల్లిస్తాం" అని చెప్పారు.

# హౌతీ రాడార్, డ్రోన్‌లను ధ్వంసం చేశాం : యుఎస్ మిలిటరీ



యెమెన్ : యెమెన్‌లో హౌతీ రాడార్ సైట్‌లు దెబ్బతిన్నాయని, ఎర్ర సముద్ర డ్రోన్‌లు ధ్వంసమయ్యాయని అమెరికా మిలిటరీ తెలిపింది. గత 24 గంటల్లో యెమెన్‌లోని ఏడు హౌతీ రాడార్ ఇన్‌స్టాలేషన్‌లను తమ బలగాలు తాకాయని, వేర్వేరు దాడుల్లో ఎర్ర సముద్ర ప్రాంతంలో ఉపరితల మరియు వైమానిక డ్రోన్‌లను ధ్వంసం చేశాయని యుఎస్ మిలిటరీ సెంట్రల్ కమాండ్ (%జజుచీజువీ%) పేర్కొంది.ఎర్ర సముద్రంలో రెండు "అన్‌క్రూడ్ ఉపరితల డ్రోన్‌లు" ధ్వంసమయ్యాయని, ఒక వైమానిక డ్రోన్ సముద్రం మీదుగా ఆకాశంలో కాల్చివేయబడిందని మధ్యప్రాచ్యంలో పనిచేస్తున్న యుఎస్ దళాలకు బాధ్యత వహిస్తున్న సెంట్ కాం చెప్పారు. ఎర్ర సముద్రంలో హౌతీ ఓడలను లక్ష్యంగా చేసుకోవడానికి యెమెన్ అనుమతించిందని యుఎస్ కమాండ్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌లో తెలిపింది. గాజాపై ఇజ్రాయెల్ చేసిన యుద్ధానికి ప్రతీకారంగా ఎర్ర సముద్రం, ఏడెన్ గల్ఫ్‌లో ఇజ్రాయెల్-అనుసంధానమైన షిప్పింగ్ - ఇజ్రాయెల్ నౌకాశ్రయాలను ఉపయోగించే ఓడలపై హౌతీ దాడులు చేస్తున్న విషయం విదితమే.

# ప్రత్యేక హోదా కుదరదు



న్యూఢిల్లీ:కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఏపీ, బీహార్ వంటి రాష్ట్రాల ప్రత్యేక హోదా డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది.ఏపీ నుంచి టీడీపీ- జనసేన, బీహార్ నుంచి జేడీ(యూ)లు కేంద్రంలో మోడీ సర్కారు మళ్లీ ఏర్పడటంలో కింగ్ మేకర్లుగా మారాయి. ఈ రెండు రాష్ట్రాల్లోని పార్టీలూ తమ రాష్ట్రాల్లో అధికార పార్టీలే. దీంతో ప్రత్యేక హోదా అంశం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి, ఎన్నో ఏండ్ల క్రితం నుంచి బీహార్కు ప్రత్యేక హోదా కల్పించాలన్న డిమాండ్లు వినిపించాయి. ప్రస్తుతం ఈ రెండు రాష్ట్రాలకు చెందిన అధికార పార్టీలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారటం నేపథ్యంలో.. ప్రత్యేక హోదాను టీడీపీ, జేడీ(యూ)లు బలంగా వినిపించే అవకాశాలున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. అయితే ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఉండదని నిపుణులు చెప్తున్నారు.వారి అభిప్రాయాల ప్రకారం.. ఆగస్టు 2014లో 13వ ప్రణాళికా సంఘం రద్దుతో, 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక, సాధారణ కేటగిరీ రాష్ట్రాల మధ్య ఎలాంటి భేదాన్ని చూపలేదు. ప్రభుత్వం 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులను ఆమోదించింది. ఏప్రిల్ 1, 2015 నుంచి కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్ను పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది. ఏదైనా వనరులను అంతరం ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు రెవెన్యూ లోటు గ్రాంట్ల కొత్త నిబంధనను కూడా జోడించింది.కొత్త నిబంధన ప్రకారం, 2014-15లో రూ. 3.48 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్రాలకు 2015-16లో మొత్తం వికేంద్రీకరణ(డివల్యూషన్) రూ. 1.78 లక్షల కోట్లకు పెరిగి రూ.5.26 లక్షల కోట్లకు చేరింది. జనాభా పనితీరును ప్రోత్సహించడానికి ఉద్దేశించిన ఫార్ములా ద్వారా రాష్ట్రాల వాటా నిర్ణయించబడుతుంది. ప్రతి రాష్ట్రం దాని స్వంత పన్ను ఆదాయాన్ని సమీకరించుకోవటానికి ప్రయత్నిస్తుంది. ఫార్ములా భౌగోళిక ప్రాంతం, అటవీ విస్తీర్ణం, రాష్ట్ర తలసరి ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. 2019లో జమ్మూకాశ్మీర్ను కేంద్రపాలిత ప్రాంతంగా రూపొందించిన తర్వాత ఎన్కే సింగ్ నేతృత్వంలోని 15వ ఆర్థిక సంఘం పన్నుల పంపిణీని సవరించి, 42 శాతం నుంచి 41 శాతానికి తగ్గించింది. కాబట్టి రాష్ట్రాలకు ప్రస్తుతం పన్ను పంపిణీ 2026 వరకు 41 శాతంగా ఉన్నది.మార్చి 2015 వరకు వర్తించే ప్రత్యేక కేటగిరీ హోదా కింద, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలు అన్ని కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం నుంచి ఆర్థిక సహకారంలో 90 శాతం పొందుతున్నాయి. రాష్ట్రాల సహకారం కేవలం 10 శాతానికి పరిమితం చేయబడింది. అసోం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, మిజోరం, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలు 2015కి ముందు ప్రత్యేక కేటగిరీ రాష్ట్ర హోదాను పొందాయి. ప్రత్యేక హోదా కేటగిరీ లేనప్ప టికీ ఈశాన్య, కొండ ప్రాంతాలకు 90:10 నిబంధన ఇప్పటికీ వర్తిస్తున్నది. అన్ని ఇతర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో కేంద్ర నిధులను అందుకుంటాయి. అంటే.. 60 శాతం కేంద్ర ప్రభుత్వ సహకారం, 40 శాతం రాష్ట్రాల వాటా.ప్రస్తుత నిబంధనల ప్రకారం రాష్ట్రా లకు ప్రత్యేక కేటగిరీ హోదా లేదన్నది స్పష్టమని నిపుణులు చెప్తున్నారు. కానీ, రెవె న్యూ లోటు, వనరుల అంతరాన్ని ఎదుర్కొం టున్న రాష్ట్రాలకు అదనపు ఆర్థిక సహాయ ప్యాకేజీని మంజూరు చేసే అవకాశం కేంద్రానికి ఉన్నదని వారు అంటున్నారు. కాబట్టి, ప్రత్యేక హోదాకు బదులు ఈ పథకం కింద ఏపీ, బీహార్లకు అదనపు నిధులు మంజూరు చేసే అవకాశాముంటుందని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు.మోడీ 3.0 నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం హోదానుపున: సమీక్షించాలని, ప్రత్యేక కేటగిరీ హోదా కోసం ఏపీ, బీహార్ల డిమాండ్లను నెరవేర్చాలని నిర్ణయించుకుంటే, ఆ ప్రతిపాదనను అరవింద్ పనగారియా ఆధ్వర్యంలోని 16వ ఆర్థిక సంఘానికి లేదా వాటి క్లియరెన్స్ కోసం నిటి ఆయోగ్కు పంపాల్సి ఉంటుంది. ఏపీ, బీహార్లతో పాటు ఒడిశా, ఛత్తీస్గఢ్, రాజస్థాన్లు కూడా ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేస్తున్నాయి.

# విజయవంతంగా యువకుడి గుండె మార్పిడి



తిరుపతి తుడా: స్థానిక టీటీడీ శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్‌లో శుక్రవారం ఓ యువకుడికి వైద్యులు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు.ఐదు గంటలు శ్రమించి వైద్యులు ఆ యువకుడి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలు... కాకినాడకు చెందిన ఓ యువకుడు(24) గుండె సంబంధ సమస్యతో బాధపడుతూ రెండు నెలలుగా తిరుపతిలోని శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని గుండె సామర్థ్యం పూర్తిగా క్షీణించిందని వైద్యులు నిర్ధారించారు. అతనికి గుండె మార్పిడి అనివార్యమని గుర్తించారు.ఈ మేరకు నెల రోజుల కిందట ఆ యువకుడి వివరాలను అవయవదాన్ వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. గుండె అందుబాటులోకి వచ్చే వరకు ఆ యువకుడిని వైద్యుల బృందం పర్యవేక్షిస్తూ ఉంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నానికి చెందిన ఓ యువకుడు(39) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, కుటుంబ సభ్యులు అక్కడే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఆ యువకుడి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించడంతో అతని అవయవాలు దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.ఈ మేరకు అవయవదాన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేశారు. దీంతో శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్ వైద్యులు విశాఖ వెళ్లి బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి గుండెను సేకరించి ప్రత్యేక విమానంలో శుక్రవారం మధ్యాహ్నం 1.55 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి తీసుకువచ్చారు. అక్కడి నుంచి గ్రీన్ చానల్ ద్వారా 19 నిమిషాల్లో శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్‌కు చేర్చారు. వెంటనే 2.15 గంటలకు ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి పర్యవేక్షణలో వైద్యులు గుండె మార్పిడి శస్త్రచికిత్సను ప్రారంభించి, సాయంత్రం 7.15 గంటలకు విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా వైద్యులను పలువురు అభినందించారు.

**15 మందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలు**

గుండె మార్పిడి ఆపరేషన్లలో తిరుపతికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. మహా నగరాల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే చేస్తున్న గుండె మార్పిడి శస్త్రచికిత్సలను టీటీడీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న టీటీడీ శ్రీ పద్మావతి కార్డియాక్ కేర్ సెంటర్‌లోనూ విజయవంతంగా చేపడుతున్నారు. ఈ ఆస్పత్రిని ప్రారంభించిన అనతికాలంలోనే 2,560 మందికి పైగా చిన్నారులకు గుండె సంబంధిత శస్త్ర చికిత్సలను చేశారు. అదేవిధంగా శుక్రవారంతో 15 మందికి గుండె మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తిచేశారు.

# కొనకుండానే కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి ధరలు.. అప్పటి వరకు పరిస్థితి ఇంతే..



అమరావతి : దేశంలో ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉల్లి ధరలు.. కొనే ముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఉల్లి సరఫరా తక్కువగా ఉండటమేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.దేశంలో ఉల్లిని ఉత్పత్తి చేసే అగ్ర గామి రాష్ట్రమైన మహారాష్ట్రలో కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో లోటు ఉందని చెబుతున్నారు. దీంతో దేశంలో గత రెండు వారాలలో ఉల్లి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి.ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఉల్లిని నిల్వ చేసి.. ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని, అలా ధరలు పెరిగిన తర్వాత అమ్ముకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. హైదరాబాద్‌లో ఉల్లిపాయల ధరల విషయానికి వస్తే.. రిటైల్ ధర సుమారు 25 శాతం, హోల్‌సేల్ ధర 15 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఉల్లి రిటైల్ ధరలు కిలో రూ. 20 ఉండగా.. హోల్ సేల్ ధర క్వింటాల్‌కు రూ. 1,581.97 గా ఉంది. ప్రస్తుతం రిటైల్ ధరలు కిలోకు రూ. 40 నుంచి రూ. 50 మధ్య ఉంది. ఒక నెల క్రితం ఉల్లి కిలో ధర రూ. 20 నుంచి రూ. 30 వరకు ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరిగాయి.అయితే, జూన్ 17న బక్రీద్ నేపథ్యంలో ఉల్లిపాయలకు దేశీయంగా భారీ డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు.. సెప్టెంబరు, అక్టోబరు వరకు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేక పోవడంతో ఉల్లి కిలో రూ. 50 నుంచి రూ. 60 దాట వచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, దేశంలోని ఉల్లిలో 42 శాతానికిపైగా ఉత్పత్తి చేసే మహారాష్ట్ర.. తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం తగ్గుదలని చవి చూసింది. మహారాష్ట్రలోని 27 జిల్లాలలో 20 నుంచి 45 శాతం వరకు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొన్నాయని గణంకాలు సూచిస్తున్నాయి.

# విధ్వంసకర పాలన నుంచి ఏపీకి విముక్తి - మినీ మహానాడులో గ్రీష్మ


జర్మనీ: జర్మనీలోని ఫ్రాంక్‌ఫార్ట్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. ఏపీలో విధ్వంసకర పాలన, నియంత పాలన వధించినందుకు గాను జర్మనీలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మతో పాటు జర్మనీ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కావలి గ్రీష్మ మాట్లాడుతూ.... ఈ ఎన్నికల్లో ఎన్ఆర్ఐలు టీడీపీ విజయ కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నికల ముందు కొన్ని నెలల పాటు మీ ఉద్యోగాలు, కుటుంబాల్ని వదలి రాష్ట్రంలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేసిన తీరు అభినంధనీయమని కొనియాడారు. నియంత జగన్ రెడ్డి సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసిన యోధుడు నారా చంద్రబాబు నాయుడని చెప్పారు. ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన దశ నుంచి జగన్ వంటి అరాచక, విధ్వంసకర పాలకుడికి ఎదురొడ్డి పోరాడి అధ్భుత, అసాధరణ విజయాన్ని మనకు అందించిన ఘనత చంద్రబాబుదని గ్రీష్మ చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ జరగాలని ఆయన కోరుకుంటారని ఆ విధంగా ఏపీని తిరిగి గాడిలో పెట్టే బాధ్యతను చంద్రబాబు తీసుకుంటారని అన్నారు. కేవలం రాష్ట్రాభివృద్ధి చెందితే సరిపోదని దేశం కూడా అభివృద్ధి చెందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షిస్తారని వెల్లడించారు. 2014లో ఒకవైపు విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించిన దార్శనికుడు చంద్రబాబని చెప్పిన గ్రీష్మ... 2019 లో తెలుగు ప్రజలు చేసిన ఒక్క తప్పిదానికి ఐదేళ్లు అంధకారంలో ఏపీ మగ్గిపోయిందని విమర్శించారు. నవరత్నాల పేరుతో ల్యాండ్, శాండ్, వైన్, మైన్‌లో ఇష్టారాజ్యంగా జగన్ రెడ్డి ప్రభుత్వం దోచుకుందని ఘటు వ్యాఖ్యలు చేసిన టీడీపీ మహిళా నేత... రాష్ట్రానికి కొత్తగా ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమేశారని దుయ్యబట్టారు. సంక్షేమ పథకాలను అందించకుండానే అందినట్లు చూపించి అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టేసిన ఘనత జగన్ రెడ్డిదని చెప్పిన గ్రీష్మ...అరాచక ప్రభుత్వాన్ని భరించలేని ప్రజలు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చావు దెబ్బ కొట్టారన్నారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారు. 11 సీట్ల నుంచి తిరిగి పుంజుకోవడానికి జగన్ రెడ్డి ఏమి చంద్రబాబు కాదని ఎద్దేవా చేశారు. 2019లో 175కి కేవలం 23 సీట్లు నెగ్గామని ఇక టీడీపీ పని అయిపోయిందని ఎవరెవరో విశ్లేషణలు ఇచ్చారని గుర్తు చేశారు గ్రీష్మ. కానీ గాయపడిన సింహం నుంచి వచ్చే గర్జనలా 164 గెలిచి అఖండ విజయాన్ని సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయంలో టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కూడా కీలకపాత్ర పోషించడం హర్షణీయమని ఈ విజయం అందరిదని అభివర్ణించారు. జగన్ ప్రభుత్వంలా హింసా, విద్వేష రాజకీయాలు, పగలు, ప్రతీకారాలు తీర్చుకునే నీఛ ప్రభుత్వం తమది కాదని చెప్పిన గ్రీష్మ... అటువంటి వాటిని చంద్రబాబు ప్రోత్సహించరని గుర్తుచేశారు. దేశాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబుకు ముఖ్యమని రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వామ్యులం కావాలని గ్రీష్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్ఆర్ఐ కోర్ కమిటీ సభ్యులు కుర్ర పవన్, బత్తల శివ, కొర్రపాటి సుమంత్, దాసరి వంశీ, మద్దిపట్ల తిట్టు, కోనేరు నరేష్, కుడితిపూడి శ్రీకాంత్, కంద్ర వెంకట్, మిక్కిలినేని అనిల్ తదిరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు: ఎందుకంటే?



హైదరాబాద్ : సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు. కేటీఆర్ తోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల ఆర్వోలకు నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ నామినేషన్ సందర్భంగా వాస్తవాలు వెల్లడించలేదని, అందువల్ల ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ తరపున పోటీ చేసిన కేకే మహేందర్ రెడ్డితోపాటు లగిశెట్టి శ్రీనివాసులు వేర్వేరుగా ఎన్నికల పిటిషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ దాఖలు చేసిన నామినేషన్ డాక్యుమెంట్స్ లో ఆయన కొడుకు కే హిమాన్షు పేరిట ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పలేదని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ ఎన్నికల అఫిడవిట్లో తనపై భార్య, మైనర్ కుమార్తెలే ఆధారపడ్డారని చెప్పారు. అయితే, గత ఏడాది జులైలో మేజర్ అయిన హిమాన్షు తనపై ఆధారపడలేదని కూడా తెలిపారని పేర్కొన్నారు. హిమాన్షు సిద్దిపేట మర్కూక్ మండలం వెంకటాపూర్ లో నాలుగు ఎకరాలు, ఎర్రబల్లిలో 32.15 ఎకరాలు కొనుగోలు చేసేందుకు వరుసగా రూ. 10.50 లక్షలు, రూ. 88.15 లక్షలు చెల్లించారని, కేటీఆర్ ఆర్థిక మద్దతు లేకుండా ఇటీవలే మేజర్ అయిన హిమాన్షుకు అంత డబ్బు ఎలా వస్తుందని ప్రశ్నించారు. తండ్రి ఆర్థిక సాయం లేకుండా అంత మొత్తాన్ని హిమాన్షు ఎలా చెల్లించగలరని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లో నిజాలు చెప్పకుండా చేయడం ప్రజాప్రాతినిథ్య చట్టంలోని సెక్షన్ 123కు విరుద్ధమని, రుక్మిణి మాదగౌడ వర్సెస్ కేంద్ర ఎన్నికల సంఘం కేసులో సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకమని వివరించారు. వాదనల అనంతరం ఈ విషయంపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేటీఆర్ తోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల రిటర్నింగ్ అధికారిని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేశారు.

# దేశంలోనే తొలిగా ఏపీలో స్కిల్ సెన్సెస్.. పవన్ కళ్యాణ్ ఆలోచన అమలు చేస్తున్న చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఎన్నికలముందు ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా మెగా డీఎస్సీ ఫైల్ పైన మొదటిసంతకం చేశారు. రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై, మూడవ సంతకం సామాజిక పింఛన్ల పెంపు నాలుగు వేలకు చేస్తూ చేశారు . అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపైన నాలుగో సంతకాన్ని, నైపుణ్య గణనపైన ఐదవ సంతకాన్ని చేశారు. అయితే నైపుణ్య గణనపైనే చంద్రబాబు చేసిన సంతకం వెనుక అద్భుతమైన ఆలోచన పవన్ కళ్యాణ్ దేనని అంటున్నారు జనసైనికులు. అయితే దేశంలోనే తొలిసారి ఏపీలో అమలు చేయాలని భావించిన స్కిల్ సెన్సెస్ పవన్ కళ్యాణ్ ఆలోచనలో నుంచే వచ్చిందని చంద్రబాబు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాధ్యతలు చేపట్టిన తొలి నాడే చంద్రబాబు, పవన్ ఆలోచనకు ప్రాధాన్యత నిచ్చి సంతకం చేసిన ఫైల్స్ లో స్కిల్ సెన్సస్ కూడా ఉండడం గమనార్హం. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నైపుణ్య గణన ఆలోచన పవన్ కళ్యాణ్ ది అని, తప్పకుండా అది చేసి తీరుతామని చెప్పారు. ఇక జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అనేక సందర్భాలలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీంతో ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే చంద్రబాబు చేసిన తొలి అయిదు సంతకాలలో ఒక సంతకం నైపుణ్య గణన ఫైలు పైన ఉండడం జనసైనికులకు సంతోషాన్ని కలిగిస్తుంది. దేశంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే స్కిల్ సెన్సెస్ లెక్కలు తీయనున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ ఆలోచన అమల్లోకి వస్తుందని, ఇది యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా ఉంటుందని జనసైనికులు సంతోషంలో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. ఇదే క్రమంలో సోషల్ మీడియా వేదికగా కూడా వైరల్ చేస్తున్నారు. సీఎం గా బాధ్యతలు స్వీకరించి ఫైల్స్ పైన సంతకాలు చేసిన తర్వాత చంద్రబాబు కొద్దిసేపు అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. వారంతా భవిష్యత్తు ఉపాధి అవకాశాలపై చంద్రబాబుకు అనేక కీలక సూచనలను చేశారు. తమ ఆలోచనలను చంద్రబాబుతో పంచుకున్నారు. అప్పుడు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు తనకు జరిగిన సంభాషణలను గుర్తు చేసి అనేక విషయాలను చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి పవన్ కళ్యాణ్ కు కొద్దిగా నటన నేర్పిస్తే, దానిని అందిపుచ్చుకుని స్వయంకృషితో తను పైకి ఎదిగానని తనతో చెప్పారని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఆంధ్ర టీడీపీకి కొత్త బాస్.. ఫైనల్ చేసిన బాబు

అమరావతి : ఆంధ్ర ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి చారిత్రాత్మక విజయం నమోదు చేసింది. 175 సీట్లకు గానూ 164 సీట్లలో గెలిచింది. వీటిలో టీడీపీ ఒక్కటి 134 సీట్లు సాధించింది. ఈ భారీ విజయంతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చంద్రబాబు ఈరోజు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో మొదటిది కేబినెట్ మంత్రులకు శాఖలు కేటాయించడం కాక రెండోది ఆంధ్ర టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు స్థానానికి మరో నేతను ఎంపిక చేయడం. ఇన్నాళ్లు ఆంధ్రప్రదేశ్ టీడీపీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అచ్చెన్నాయుడు ఇప్పుడు రాష్ట్ర కేబినెట్‌లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీకి కొత్త రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకోవడంపై బాబు స్పెషల్ ఫోకస్ పెట్టి నిర్ణయం తీసుకున్నారు.

**పల్లాకే అధ్యక్షుడి బాధ్యతలు**

అచ్చెన్నాయుడు స్థానాన్ని భర్తీ చేయగల సీనియర్ నేత కోసం చంద్రబాబు చూస్తుండగా ఆయనకు పల్లా శ్రీనివాస రావు గుర్తుకొచ్చారు. పార్టీలో మంచి పేరు, రాజకీయాల్లో అనుభవం, పార్టీ వ్యవహారాలపై పట్టు, ప్రజల్లో పలుకుబడితో పాటు తాజాగా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ 35,235 ఓట్లతో విజయం సాధించిన నేత కావడంతో ఆయన పేరును చంద్రబాబు ఫైనల్ చేసేశారు. ఈ విషయంలో చంద్రబాబు నిర్ణయంపై పార్టీ నేతలు ఎవరూ కూడా అభ్యంతరం వ్యక్తం చేయలేదని, పల్లా శ్రీనివాస్ ఎంపికను స్వాగతించారని సమాచారం. కేబినెట్ కుదురుకున్న మరుసటి రోజు ఆంధ్ర టీడీపీ చీఫ్‌గా పల్లా శ్రీనివాసరావు పేరును చంద్రబాబు ప్రకటించనున్నారని తెలుస్తోంది.



**కేబినెట్లో స్థానం దక్కలేదనా..**

అయితే రాష్ట్ర కేబినెట్‌లో స్థానం దక్కుతుందని ఎంతో ఆశగా ఎదురుచూసిన నేతల్లో పల్లా శ్రీనివాస రావు కూడా ఒకరు. ఆయనతో పాటు మరెందరో సీనియర్లు కేబినెట్ మంత్రి పదవి కోసం ఎదురుచూశారు. కానీ వారికి నిరాశే మిగిలింది. ఈ నేపథ్యంలో వారిని బుజ్జగించే చర్యల్లో భాగంగానే వారికి పార్టీ వ్యవహార బాధ్యతలను చంద్రబాబు అప్పగిస్తున్నారని, తద్వారా పార్టీని మీచేతుల్లో పెడుతున్నా చెప్పకనే చెప్తున్నారని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా టికెట్ ఆశించిన భంగపడిన నేతలకు కూడా నామినేటెడ్ పదవులు ఇచ్చే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలుస్తోంది.

# సామాన్యులకు గుడ్ న్యూస్.. తగ్గనున్న పప్పు ధరలు! ఎంతంటే..



అమరావతి : నేటికాలంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంట్లో గ్యాస్ నుంచి. అన్ని రకాల వస్తువులు భారీగా ధరలు పలుకుతు న్నాయి. ఇటీవలే టమాటాలు సామాన్యుడి కన్నీరు తెప్పించేలా రికార్డు స్థాయిలో రూ. 100లకి చేరింది. ఇలా అది, ఇది అని కాకుండా ప్రతి వస్తువులు ప్రజలకు చుక్కులు చూపిస్తున్నారు. పెరిగిపోయిన ధరలతో సామాన్యులు అల్లడిపోతున్నారు. ఈ క్రమంలోనే వారికి ఓ చిరు శుభవార్త ఒకటి బయటకు వచ్చింది. పప్పు ధరలు తగ్గనున్నట్లు తెలుస్తోంది. మరీ.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం. ఈమధ్యకాలంలో వంటనూనె, టమాటలు, గ్యాస్ సిలిండర్ వంటి అనేక నిత్యవసరాలు పెరిగి..సామాన్యుడికి గుదిబండగా మారాయి. అలానే పప్పులు కూడా తాము ఏమి తగ్గమన్నట్లు మొన్నటి వరకు అధిక ధరగా ఉన్నాయి. దీంతో మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలోనే వారి భారీ శుభవార్తే అందిందని చెప్పాలి. వివిధ రకాల పప్పు ధరలు తగ్గనున్నట్లు తెలుస్తోంది. ఈసారి తగినంత వర్షపాతం ఉంటుందన్న అంచనాలు నేపథ్యంలో దిగుమతులు పెరుగుతున్న కారణంగా వచ్చే నెల నుంచి కంది, శనగ, మినప వంటి పప్పుల ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పప్పుల ధరల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర పౌరసఫరాల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. శుక్రవారం మీడియా సమావేశం పెట్టిన ఆయన కీలక విషయాలను వెల్లడించారు. వచ్చే నెల నుంచి కంది, వేరు, మినప పప్పుల దిగుమతులు కూడా పెరుగుతాయని తెలిపారు. దీంతో ఇది దేశీయ సరఫరాను పెంపొందించడానికి సహాయపడుతుందని ఆమె అన్నారు. గత ఆరు నెలల నుంచి కంది, శనగ, మినప పప్పుల ధరలు స్థిరంగా ఉన్నాయని, కానీ ఆ ధరలు కూడా అధిక స్థాయిలో ఉన్నాయని ఆమె తెలిపారు. ముఖ్యం పెసర, ఎర్ర కంది పప్పుల రేట్లు ఎక్కువగా పెరగలేదని అన్నారు. వినియోగదారుల వ్యవహారాల విభాగం 550 ప్రధాన వినియోగ కేంద్రాల నుంచి రిటైల్ ధరలను సేకరిస్తుందని, ఈసారి వానాలు కూడా బాగానే పడతాయని వాతావరణ శాఖ అంచనా వేసిందని కార్యదర్శి పేర్కొన్నారు. దేశీయ లభ్యతను పెంచడానికి రిటైల్ ధరలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుందని ఆమె స్పష్టం చెప్పారు. శనగ పప్పు కిలో 60 రూపాయలకు అమ్మాలన్న ప్రభుత్వ పథకం సామాన్యులకు ఊరటనిస్తోందని ఆమె పేర్కొన్నారు. గతేడాది భారతదేశం దాదాపు 6 లక్షల టన్నుల మినపపప్పు దిగుమతి చేసుకుందని, రానున్న రోజుల్లో మంచి వర్షాల కారణంగా కూరగాయల ధరలూ తగ్గుతాయని నిధి ఖరే అన్నారు. మొత్తంగా కేంద్ర ప్రభుత్వం చెప్పిన ఈ వార్త సామాన్యులకు శుభవార్తే అని చెప్పాలి.

# ఎవరీ టీటీడీ కొత్త ఈవో?

తిరుపతి: ప్రపంచంలోని అత్యంత ధనిక హిందూ దేవాలయ ట్రస్టులలో ఒకటైన తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఐఏఎస్ అధికారి జె శ్యామలరావును నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కొత్త కూటమి ప్రభుత్వం ప్రకటించింది. తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తానన్న సీఎం చంద్రబాబు.. టీటీడీ ఈవో ధర్మారెడ్డిని తొలగించారు. ఆయన స్థానంలో జే శ్యామలరావును నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా తిరుమలలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీ నిర్వహిస్తోంది. ఏవీ ధర్మారెడ్డి స్థానంలో 1997 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి శ్యామలారావు రాష్ట్ర సర్కార్ నియమించింది. ఉన్న శ్యామలారావు.. గతంలో విశాఖ కలెక్టర్‌గాజనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ జూన్ 14న నోటిఫికేషన్ జారీ చేసింది మరియు ఈ ఉత్తర్వు సీనియర్ ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ అధికారిని టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పూర్తి అదనపు బాధ్యత నుండి తొలగిస్తుంది. ప్రస్తుతం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్యామలరావు ఉన్నారు. గతంలో ఆయన విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. అంతకుముందు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ఎండీగా పని చేశారు. మున్సిపల్, అడ్మినిస్ట్రేషన్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పౌరసరఫరాలు, హోంశాఖల్లోనూ అనుభవం ఉంది. కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనకు పాల్పడిందని ఆరోపించారు. తిరుమల అడ్మినిస్ట్రేషన్‌ను ప్రక్షాళన చేస్తాను అని అన్నారు.



# అన్నదమ్ముల బంధాన్ని ఆవిరి చేసిన ఆస్తి గొడవ



హైదరాబాద్ : నారాయణ పేట జిల్లా ఊట్కూరు మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో భూతగాదాలు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. తాత పంచిన ఆస్తి.. అన్నదమ్ముల బంధాన్ని ఆవిరి చేసింది. ఎకరా భూమి కోసం జరిగిన తగాదా మానవత్వాన్ని మట్టిలో కలిపేసింది. పచ్చని పొలంలో నెత్తురు చిందించి చిన్నాన్న కుమారుడినే అమానుషంగా బలితీసుకుంది. చిన్నపొర్ల గ్రామానికి చెందిన లక్ష్మప్పకు ఇద్దరు భార్యలున్నారు. పెద్ద భార్య బాలమ్మకు ఒక కుమారుడు సంజప్ప... చిన్న భార్య తిప్పమ్మకు ఇద్దరు కుమారులు పెద్ద సౌరప్ప, చిన్న సౌరప్పలున్నారు. తనకున్న 9ఎకరాలను లక్ష్మప్ప ముగ్గురికి మూడెకరాల చొప్పున పంచగా ఇద్దరు భార్యలకు సమంగా పంచాలంటూ వివాదం మొదలైంది. తమకు రావాల్సిన ఎకరంన్నర భూమిని ఇవ్వాలంటూ సంజప్ప కుమారులు కొన్నాళ్లుగా తమ చిన్నమ్మ పిల్లలైన పెద్ద సౌరప్ప, చిన్న సౌరప్పలతో గొడవ పడుతూ వస్తున్నారు. పెద్ద సౌరప్ప కుమారుడు సంజప్ప హైదరాబాద్‌లో మేస్త్రీ పనిచేస్తూ... అక్కడే ఉంటున్నారు. కుటుంబాన్ని నగరంలోనే ఉంచి పొలం సాగు చేసేందుకు పదిరోజుల క్రితం సంజప్ప ఊరికి వచ్చాడు. గురువారం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పొలం వద్దకు వెళ్లి, దున్నేందుకు ప్రయత్నిండగా అప్పటికే పొలానికి వచ్చిన పెద్దనాన్న కుటుంబం అడ్డుకుంది. ఈ క్రమంలోనే వాగ్వాదం చోటుచేసుకోగా సంజప్పపై కర్రలతో విచక్షణారహితంగా దాడిచేశారు. పెద్దనాన్న కుటుంబానికి చెందిన గుట్టప్ప, ఆశప్ప, ఆటో సంజు, చిన్న వెంకటప్ప, శ్రీను, కిష్టప్ప, నకలప్పతో పాటు ఇంకొందరు వ్యక్తులు సంజప్పపై దాడి చేయటంతో నిస్సహాయస్థితిలో కుప్పకూలిపోయాడు. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నా స్థానికులు అడ్డుకున్నా వదలకుండా చితకబాదారు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సంజప్పను స్థానికులు, కుటుంసభ్యులు నారాయణపేట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించటంతో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంజప్ప అక్కడ ప్రాణాలు కోల్పోయాడు. గురువారం మధ్యాహ్నం అమానుష ఘటన చోటుచేసుకోగా దాడిదృశ్యాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. సంజప్ప మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. ఘటనాస్థలిలో ఆధారాలు సేకరించిన పోలీసులు నిందితులను విచారిస్తున్నారు.

# ఇక రోజా ముంబయికి..

అమరావతి : విజయవాడ విమానాశ్రయం నుంచి ముంబయికి విమాన సర్వీసు శనివారం ప్రారంభంకానుంది. ఈ సర్వీసును విజయవాడ విమానాశ్రయంలో శనివారం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించనున్నారు. ఈ సర్వీసు కోసం బాలశౌరి చాలాకాలం ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు ఆయన కృషి ఫలించింది. శనివారం సాయంత్రం 5.15 గంటలకు ముంబయి నుంచి విజయవాడకు ఎయిరిండియా విమానం రానుంది. ఈ విమానం పైకి వాటర్ వెదజల్లి ఇక్కడి సిబ్బంది ఘనస్వాగతం పలుకుతారు. ఆ తర్వాత సాయంత్రం 5.30 గంటలకు టెర్మినల్ బిల్డింగ్‌లో కేక్ కటింగ్ జరుగుతుంది. అనంతరం ప్రయాణికులకు ఇద్దరు ఎంపీలు బోర్డింగ్ పాస్‌లు అందిస్తారు. మొత్తం 185 మంది సామర్థ్యంతో ఈ విమానం నడుస్తుంది. నెల రోజుల కిందటే ఎయిరిండియా సంస్థ విజయవాడ–ముంబయికి టికెట్ బుకింగ్ చేపట్టింది. రూ. 5,600 ప్రారంభ టికెట్ ధరగా నిర్ణయించడంతో డిమాండ్ ఏర్పడింది. వాస్తవానికి విజయవాడ నుంచి ముంబయికి గతంలోనే విమాన సర్వీసు నడిచేది. కానీ, కరోనా సమయంలో రద్దయ్యింది. అయితే, విజయవాడ నుంచి ముంబయికి సర్వీసు నడపాలని ఏపీ చాంబర్స్..విమానాశ్రయ అధికారులకు, ఎయిరిండియాతో పాటు పలు విమానయాన సంస్థలకు, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ)కు లేఖ రాసింది. దీనిని ఎయిరిండియా స్వాగతించింది. సర్వీసు నడిపేందుకు నెల కిందటే సంసిద్ధత తెలిపింది. షెడ్యూల్‌ను కూడా ప్రకటించి బుకింగ్ చేపట్టింది. రోజూ రాత్రి 7.10 గంటలకు ఈ సర్వీసు విజయవాడ నుంచి బయల్దేరుతుంది.



# Andhra Pradesh: Chief Minister Naidu announces Rs 5 lakh aid

Amaravathi (Andhra Pradesh) [India], June 15 (ANI): Andhra Pradesh Chief Minister Chandrababu Naidu has announced Rs 5 lakh financial assistance and Rs 10,000 monthly pension for a resident of Kakinada, who allegedly faced harassment from the former YS Jagan Reddy-led YSRCP government.The woman Arudhra called on Chief Minister at the State Secretariat on Friday along with her daughter , Sailakshmi Chandra. She explained to chief minister and the TDP leader Chandrababu how she was "harassed" by the YSRCP government and that her daughter is suffering from serious backbone problems, according to a statement released by the TDP. The woman told the Chief Minister about the "problems" created by the local YSRCP leaders when she tried to dispose of her property to meet the medical expenses of her daughter.She said that she was forced to knock on the doors of the court for disposing off her land at Amalapuram.The Chief Minister assured her that the State Government will do its best to assist her in the legal cases that she is facing with regard to her property, according to a statement by the TDP.


# BJP, Congress Hold 'Matka Phod' Protest Against AAP As City Grapples With Water Crisis



New Delhi: The ongoing water crisis in the national capital has taken a fresh turn as both Bharatiya Janata Party (BJP) and Congress on Saturday took out their separate 'Matka phod' protests in the city against the incumbent Aam Aadmi Party (AAP) government.The Congress workers held pots (Matka) in their hand shouting slogans CM Arvind Kejriwal government over shortage of water."The public is being cheated in the name of water...Poor people are suffering the most...The governments are playing the blame game...Why was water not arranged in advance ?... They were busy doing politics...The Congress party will hold a 'matka phod' protest in Delhi to wake up the deaf and dumb government...They have connived with tanker mafia..," a Congress worker said.The workers of the Delhi BJP broke the pots outside AAP minister Atishi's office. Speaking on this BJP leader Shehzad Poonawalla said, "... This water crisis did not start yesterday. It has been going on throughout the elections because summer had already begun. Because they were in an alliance with the AAP in Delhi and had shared seats, they did not raise the issue back then... ""Delhi is facing a water shortage today because in the last 10 years, AAP has done nothing but corruption... 50% of water supplied to Delhi goes to waste... AAP has given protection to water tanker mafias... No enquiry is conducted against water-tanker mafias even after the orders of the SC. This tells a lot about the association of AAP with the water mafias and the selective association between Congress and AAP..." he added.Meanwhile, Atishi on Saturday held a review meeting with senior officials of Delhi Jal Board and Urban Development Department over the issue of water shortageNotably, AAP has been alleging that BJP's Haryana government is stopping the water meant for Delhi while the saffron party has claimed that the Delhi government is now doing "water scam" after "liquor scam".Reeling under severe heatwave, there has been a massive shortage of water in several areas in the national capital and the top court also slammed the AAP government for not being able to handle the tank mafias.

# Home Minister Amit Shah reviews J&K security situation; calls high-level meeting on June 16

Union Home Minister Amit Shah on Friday reviewed the security situation in Jammu and Kashmir in the wake of several terror incidents there, including an attack on a bus ferrying pilgrims, sources said.He called a high-level meeting on June 16, to be attended by National Security Adviser Ajit Doval, Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha, top officials of the Army, CRPF and others to review the prevailing situation in the Union Territory and steps taken to check terror incidents.During Sunday's meeting, the home minister will also take stock of the preparedness for the annual Amarnath Yatra which will begin on June 29, sources said.The home minister was briefed about the prevailing situation in Jammu and Kashmir and the steps taken following the terror incidents, they said.Terrorists struck at four places in Reasi, Kathua and Doda districts of Jammu and Kashmir over the past four days, killing nine pilgrims and a CRPF jawan, and leaving seven security personnel and several others injured.Two suspected Pakistani terrorists were also killed in an encounter with security forces in Kathua district and a large quantity of arms and ammunition were recovered from them.On Sunday, terrorists opened fire on a 53-seater bus carrying pilgrims when it was en route to the Mata Vaishno Devi shrine in Katra from the Shiv Khori temple. The bus, carrying pilgrims from Uttar Pradesh, Rajasthan and Delhi, plunged into a deep gorge following the gunfire, killing nine people and injuring 41 others.On Tuesday, terrorists fired at a joint checkpost of the Rashtriya Rifles and police at Chattergalla in Bhaderwah while a search party in the Gandoh area of Doda district



